JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I గురువారం 08-01-2026
Medchal - Malkajgiri I Thursday 08-01-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 223
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 223 I Pages : 8 I ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




# కార్నర్ లో కార్

- డైరెక్ట్‌గా గులాబీ బాస్‌పైనే బాణాలు ఎక్కుపెడుతోంది
- కల్వకుంట్ల ఫ్యామిలీ లక్ష్యంగానే ఆమె రాజకీయ పోరాటం
- ఇదే ఇప్పుడు కారు పార్టీలో హాట్ టాపిక్
- కేసీఆర్‌తో సహ బీఆర్ఎస్ పార్టీ, పాలనపై కవిత చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలు, విమర్శలు ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చ

**జయభేరి, హైదరాబాద్, జనవరి 7 :**

నిన్నమొన్నటి వరకు ఆమె టార్గెట్ హరీశ్‌రావు. అప్పుడప్పుడు కేటీఆర్‌పై అటాక్. మధ్యలో సంతోష్‌పై సెటైర్లు. కానీ ఇప్పుడు అక్క.. డైరెక్ట్‌గా గులాబీ బాస్‌పైనే బాణాలు ఎక్కుపెడుతోంది. పెద్ద సార్ టార్గెట్‌గానే.. ఇంకా చెప్పాలంటే కల్వకుంట్ల ఫ్యామిలీ లక్ష్యంగానే ఆమె రాజకీయ పోరాటం ఉండబోతుందన్నది చెప్పకనే చెప్పేస్తోంది. కానీ కవిత కామెంట్స్‌పై కల్వకుంట్ల ఫ్యామిలీ నుంచి మాత్రం నో రియాక్షన్. కవిత రోజు రోజుకు డోస్ పెంచుతున్నా బీఆర్ఎస్ కీలక నేతలెవరూ స్పందించడం లేదు. ఇదే ఇప్పుడు కారు పార్టీలో హాట్ టాపిక్‌గా మారుతోంది. కారులో ఉన్నప్పుడే అందరినీ కార్నర్ చేసింది. ఒక్క అధినేతను వదిలిపెట్టి.. హరీశ్, కేటీఆర్, సంతోష్‌ను.. వరుసపెట్టి అటాక్ చేస్తూ వచ్చింది కవిత. ఇక బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశాక.. ఆమె విమర్శల దాడి ఇంకా ఎక్కువైంది. ఎక్కడికెళ్లినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే టార్గెట్ గా ఆరోపణలు చేస్తూ వస్తున్నారు కవిత. అయినా హరీశ్, కేటీఆర్

...మిగతాది 2 లో

# భారతదేశాన్ని తక్కువ అంచనా వేయకండి



- బ్రిటన్ - జపాన్‌లను అధిగమిస్తోంది త్వరలోనే..!
- భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ 2027 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉంటుందని అంచనా వేసింది. పెట్టుబడి బ్యాంకు భారతదేశ వాస్తవ GDP వృద్ధి 2027 ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతంగా ఉంటుందని అంచనా వేసింది.

**జయభేరి, న్యూఢిల్లీ:**

భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచ బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ 2027 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉంటుందని అంచనా వేసింది. పెట్టుబడి బ్యాంకు భారతదేశ వాస్తవ GDP వృద్ధి 2027 ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. ఇది 2026 ఆర్థిక సంవత్సరంలో 7.3 శాతం కంటే కొంచెం తక్కువగా ఉంది. డిమాండ్‌కు మద్దతుగా నిర్ణయాత్మక విధాన మార్పు వృద్ధిని పెంచుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ పేర్కొన్నారు. 2025లో భారతదేశం ఆదాయపు పన్ను ఉపశమనాన్ని అందించింది. వస్తువులు, సేవల పన్ను (GST)ని హేతుబద్ధీకరించింది. అన్ని రకాల పన్నులను సరళీకృతం చేసింది.. ద్రవ్యతను పెంచడంపై దృష్టి పెట్టింది. వినియోగానికి మద్దతుగా RBI రెపో రేటును మొత్తం 125 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 2021లో భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఈ సమయంలో భారతదేశం బ్రిటన్‌ను అధిగమించి

...మిగతాది 2 లో

# షాపుల్లో లేని యూరియా యాప్ లలో ఎలా వస్తుంది



- కమీషన్లకు కక్కుర్తి పడుతున్న ముగ్గురు మంత్రులు : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జయభేరి, ఖమ్మం :**

ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ నూతన సర్పంచులు, ఉప సర్పంచుల అభినందన సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు దిండిగల రాజేందర్, ఖమర్, మాజీ ఎమ్మెల్యేలు చంద్రావతి, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎండగట్టారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాలు లేవు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్లలో చెప్పులు కనిపిస్తున్నాయి.

...మిగతాది 2 లో



# ఢిల్లీకి చంద్రబాబు

- విభజన హామీలు, 16వ ఆర్థిక సంఘం
- డిన్నర్ మీటింగ్: స్నేహపూర్వక బేరసారాలు

**జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 7 :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం హఠాత్తుగా ఢిల్లీకి పర్యటన ఖరారు కావడం, అది కూడా కేవలం అమిత్ షాతో

...మిగతాది 2 లో

# ఐయామ్ సేల్స్‌మ్యాన్ ఆఫ్ ద ఇయర్

- డొనాల్డ్ ట్రంప్
- సుంకాలు, వాణిజ్య ఉద్రిక్తతలు & రష్యన్ చమురు



2 లో

# కుటిల రాజకీయం.. కవిత కన్నీటి పర్యంతం

2 లో

మొదటిపేజీ తరువాయి

## కార్నర్ లో కార్

సహా బీఆర్ఎస్ ముఖ్యనేతలెవరూ ఆమె కామెంట్స్‌పై అస్సలు రియాక్ట్ కావడం లేదు. లేటెస్ట్ మండలి వేదికగా కవిత మాట్లాడిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటివరకు హరీష్ రావు, కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ ముఖ్యనేతలందరిపైనా విమర్శలు చేస్తూ వస్తున్న కవిత ఇప్పుడు మరింత స్పీడ్ పెంచారు. మొన్నటివరకు కేసీఆర్ దేవుడని, తన హీరో అని చెప్పిన కవిత.. ఇప్పుడు ఆయనపైన ఇండైరెక్ట్ అటాక్ చేయడం చర్చకు దారితీస్తోంది.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరు నేరుగా తీసుకోకపోయినా ఆయనపై విమర్శలు చేశారు కవిత. శాసనమండలి సాక్షిగా కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనపై సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పాలన అంతా అవినీతిమయం అంటూ పరోక్షంగా కేసీఆర్‌ను కార్నర్ చేసే ప్రయత్నం చేశారు కవిత.

తెలంగాణను ఏం ఉద్ధరించామని టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ రాజకీయాలకు వెళ్లారంటూ మండలిలో ఉచ్చరించకూడని భాషతో తండ్రి కేసీఆర్‌ను ప్రశ్నించారామె.

కేసీఆర్‌తో సహా బీఆర్ఎస్ పార్టీ, పాలనపై కవిత చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలు, విమర్శలు ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముందు హరీశ్‌రావు, తర్వాత కేటీఆర్, ఇప్పుడు నేరుగా అధినేత కేసీఆర్‌ను అంటే మొత్తం కేసీఆర్ ఫ్యామిలీనే కవిత టార్గెట్ చేస్తున్నా..వాళ్లేవరు ఆమె కామెంట్స్‌పై ఎందుకు స్పందించడం లేదన్నది బీఆర్ఎస్ వర్గాల నుంచి ఎదురవుతున్న ప్రశ్న. కవిత వ్యాఖ్యలు, ఆమె చేసిన ఆరోపణలు బీఆర్ఎస్ పార్టీకి ఎంతో కొంత నష్టాన్ని కలిగిస్తాయని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారట. ఆమె శాసన మండలిలో కన్నీళ్లు పెట్టుకుని మరీ అధినేత కేసీఆర్ సహా పార్టీపై, తొమ్మిదిన్నరేళ్ల పాలనపై ఆరోపణలు చేయడంపై గులాబీ లీడర్లు ఆందోళన చెందుతున్నారట.

కవిత ఇంతలా సీరియస్ కామెంట్స్ చేసినా..అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు రియాక్ట్ కావడం లేదన్నది బీఆర్ఎస్ నేతలకు, క్యాడర్‌కు అంతుచిక్కడం లేదట.కవిత వ్యాఖ్యలపై పార్టీ నుంచి ఎంత మంది మాట్లాడినా ఆ ముగ్గురిలో ఎవరో ఒకరు స్పందిస్తే ఎఫెక్ట్ వేరేగా ఉంటుందని చర్చించుకుంటున్నారట. లేకపోతే బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అయోమయానికి గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఇదే సమయంలో కవిత ఆరోపణలను అధినేత కేసీఆర్ కాకపోయినా కనీసం కేటీఆర్, హరీశ్‌రావు ఖండించకపోతే పార్టీకి నష్టం జరగడంతో పాటు ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు అస్త్రాలుగా మారతాయన్న ఆందోళన వ్యక్తమవుతోందటపార్టీ మహిళా నేతలతో కవితకు కౌంటర్ ఇప్పించినా అది ప్రజల్లోకి వెళ్లదని, కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై ఆమె ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి వాళ్లు సమాధానం చెప్తేనే బాగుంటుందన్న ఒపీనియన్స్ వస్తున్నాయట.

అయితే కవిత అంతలా ఫ్యామిలీ మెంబర్స్‌ను టార్గెట్ చేస్తున్నా వాళ్లు మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యం వేరే ఉందన్న టాక్ వినిపిస్తోంది. కవిత ఎంత కాదనుకున్నా తమ కుటుంబ సభ్యురాలేనని, అధినేత కేసీఆర్ కూతురు కాబట్టి..ఆమె ఎన్ని ఆరోపణలు చేసినా కేటీఆర్, హరీశ్‌రావు మౌనంగా ఉండాల్సి వస్తోందట. కవిత ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో లేకున్నా తమ ఫ్యామిలీ మెంబరే కావడంతో ఆమెపై తాము మాట్లాడటం సరికాదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కవిత ఇలా అధినేత కేసీఆర్‌పైనా తీవ్ర ఆరోపణలు చేస్తున్నా మౌనంగా ఉంటే బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌తో పాటు జనంలోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో కవిత దూకుడు ఎలా ఉంటుందో..బీఆర్ఎస్ రియాక్షన్ ఇంకెలా ఉంటుందో వేచి చూడాలి.

## భారతదేశాన్ని తక్కువ అంచనా వేయకండి

ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అప్పటి నుండి భారతదేశం వేగం కొనసాగుతోంది. గత 25 సంవత్సరాలుగా భారతదేశం 6.4 శాతం, చైనా 8.0 శాతం కంటే వెనుకబడి ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో ఈ ధోరణి మారిపోయింది.

అందుకే భారతదేశం గత సంవత్సరం జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. గత శుక్రవారం (జనవరి 02, 2026), SBI మ్యూచువల్ ఫండ్ భారతదేశ నామమాత్రపు GDP వృద్ధి రేటు 2026, 27 ఆర్థిక సంవత్సరంలో సుమారు 11 శాతానికి, వాస్తవ GDP వృద్ధి సుమారు 7.2 శాతానికి పెరుగుతుందని అంచనా వేసింది. ప్రభుత్వ విధాన మార్పులు, మెరుగైన, ఖరీదైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే ప్రజల ధోరణి పెరుగుతున్న కారణంగా రాబోయే సంవత్సరాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు అనుకూలంగా ఉంటాయని SBI మ్యూచువల్ ఫండ్ నివేదిక పేర్కొంది. అయితే, ఈ కాలంలో ప్రపంచ మాంద్యం, భౌగోళిక రాజకీయాలు ఆర్థిక వ్యవస్థకు సవాలుగా మారవచ్చు. ఇండియన్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్ (ఇండ్‌రా) మంగళవారం నాడు భారత ఆర్థిక వ్యవస్థ 2026, 27 ఆర్థిక సంవత్సరంలో (2027 ఆర్థిక సంవత్సరం) 6.9 శాతం వృద్ధి చెందుతుందని అంచనా వేసింది. అయితే, ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన 7.4 శాతం వృద్ధి రేటు కంటే తక్కువ.

## షాపుల్లో లేని యూరియా యాప్ లలో ఎలా వస్తుంది

షాపుల్లో లేని యూరియా యాప్లలో ఎలా వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎగవేతలు, కూల్చివేతలు. కౌలు రైతులకు ఇస్తామన్న డబ్బులు ఇచ్చారా? ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారా? రెండేళ్లలో ఏం అభివృద్ధి జరిగింది? కూల్చివేతలు, ఎగవేతలే కనిపిస్తున్నాయి. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వం. ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలని కేసీఆర్ పని చేశారు. ఇప్పుడు ఇదే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నారు.

కనీసం రైతులకు యూరియా ఇప్పించలేని పరిస్థితిలో ఉన్నారు. కమీషన్ల కోసమే ఆ ముగ్గురు పని చేసేది. 30 శాతం ట్యాక్స్ నడిపిస్తున్నారు వాళ్లు. ఆరు గ్యారెంటీలు భద్రంగా పెట్టుకోండని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆనాడు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇప్పుడు రెండేళ్లు అయినా గ్యారెంటీలు అమలు కాలేదు. దీనికి భట్టి ఏమి సమాధానం చెబుతారు? అని అన్నారు. ఆనాడు కేసీఆర్ ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే ఉద్దేశంతో సీతారామ సాగర్ ప్రాజెక్టు పనులను 90% పూర్తి చేశారు. కానీ ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కమీషన్ల కోసం కక్కుర్తి పడి ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. 30% కమిషన్ వసూలు చేసి జేబులు నింపుకోవడమే తప్ప.. జిల్లాకి పనికొచ్చే పనులు చేయడం లేదు.ఆనాడు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డును అత్యంత భద్రంగా దాచి పెట్టుకోమన్నాడు భట్టి విక్రమార్క. హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు.. మరి రెండేళ్ళు అవుతుంది మీ హామీలు ఎక్కడ పోయాయి? ఇప్పుడు గ్యారెంటీ కార్డు ఎక్కడ పెట్టాలని అన్నారు.

## సుద్దపల్లి సుధాకర్, శ్రీకాంత్ లను కోర్టులో హాజరు పర్చాలి

**పోలీస్ అధికారులకు పిఓడబ్లూ మహిళా సంఘం జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క విజ్ఞప్తి**

జయభేరి, హైదరాబాద్ జనవరి 7 :

సిరిసిల్ల పోలీస్ లు విచారణ పేరుతో మంగళవారం మధ్యాహ్నం అదుపులోకి తెవేసుకున్న సీపీఐ (ఎమ్ ఎల్) చంద్రు పుల్లారెడ్డి పార్టీ అనుబంధ రైతు కూలి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుద్దపల్లి సుధాకర్, శ్రీకాంత్ లను ఎలాంటి హానీ చెయ్యకుండా కోర్టులో హాజరు పర్చాలని పిఓడబ్లూ మహిళా సంఘం జాతీయ కార్యదర్శి సంపంగి పద్మక్క ఒక ప్రకటనలో పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేసారు. నిన్న రైతు కూలి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుద్దపల్లి సుధాకర్, శ్రీకాంత్ ఇతరులను సిరిసిల్ల పోలీసులు అదుపులోకి తెసుకున్నారని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులు ,మానసిక మనోవేదనకు,భయాందోళనకు గురి అవుతున్నారని పేర్కొన్నారు.

# కుటిల రాజకీయం.. కవిత కన్నీటి పర్యంతం

- శాసనమండలిలో సుదీర్ఘంగా మాట్లాడిన కవిత కన్నీరే..
- కొత్త పార్టీ స్థాపించబోతున్న అని చెప్పడానికి శాసనమండలి వేదిక అయిందా..!?
- శాసన మండల కి రాజీనామా చేసిన సభాపతి ఎలా ఆమెకు సమయాన్ని కేటాయించారు!?
- భారత రాజ్యాంగాన్ని అవమానించినట్లు కాదా..


జయభేరి, హైదరాబాద్ :





ఇలా ఎన్నో ప్రశ్నలు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తున్నాయి. నిజానికి కల్వకుంట్ల కవిత తన శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి మనందరికీ తెలుసు. శాసనమండలి సమావేశాలు జరుగుతున్న తరుణంలో తనకి సమయం ఇవ్వట్లేదని ఒకంత అసహనానికి గుర్తై నా కవిత కోరికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రేమతో స్వీకరించినట్టుగా కనిపిస్తోంది. శాసనమండలిలో సుదీర్ఘ ప్రసంగం చేయడానికి అంత సమయాన్ని సభాపతి ఎలా ఇస్తారు అనే వాదన బలంగా వినిపిస్తోంది. శాసనమండలికి రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత ఏకంగా తెలంగాణ రాష్ట్రాన్ని పర్యటిస్తూ తన సొంత పార్టీని కూకటి వేళ్లతో పెకిలించేసేలా మాట్లాడుతూ హరీష్‌రావు పై అవినీతి ఆరోపణలు చేస్తూ వస్తున్న సంగతి అందరికీ తెలిసిందే.

కానీ శాసనమండలి సాక్షిగా గత ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతిని అవినీతికి పాల్పడ్డ వారిని విడిచి పెట్టేదే లేదని కచ్చితంగా ప్రశ్నించి తీరుతానని శాసనమండలి సాక్షిగా చెప్పాల్సిన అవసరం ఏముంది... తమ ఇంట్లో జరిగిన గొడవ కారణంగా తాను పార్టీ నుండి సస్పెండ్ కాలేదని అవినీతి చూడలేక సొంత వారైనా కడిగిపారేసినందుకే నాపై వేటు పడిందని చెప్పుకొచ్చిన కవిత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా తెలంగాణ రాష్ట్ర సమితి పేరు మార్చినప్పుడే నేను వ్యతిరేకించానని అనేక విషయాలు శాసనమండలి సాక్షిగా చెప్పుకొచ్చింది. వాస్తవానికి సొంత విషయాలు కుటుంబ కలహాలు తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి పెట్టే విధి విధానంలో రాజకీయ పార్టీగా కీలక పరిణామాలను ఎదుర్కొన్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని కూడా శాసనమండలిలో తన ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం దేనికి సంకేతం? కల్వకుంట్ల కవిత తాజాగా మరో రాజకీయ పార్టీని పెట్టడానికి శాసనమండలి వేదికగా మారిపోయింది! ఇచోద్యానంత చూస్తున్న సభాపతి శాసనమండలిలో కూర్చున్న ప్రతినిధులు మౌనం వహించడమే వారి వంతుగా మారిపోయింది! రాజ్యాంగానికి లోబడి నడవాల్సిన శాసనసభ శాసనమండలి పూర్తిగా గాడి తప్పుతున్నట్టుగా కనిపిస్తుంది అని పలు మాధ్యమాల్లో విస్తృతమైన చర్చలు జరుగుతున్నాయి! వాస్తవానికి కల్వకుంట్ల కవిత రాజీనామా చేసిన తర్వాత ఆమెను మండలిలో ఎలా మాట్లాడనిస్తారు ఎలా ప్రవేశం కల్పిస్తారు అన్న వాదోపవాదములు బలంగా వినిపిస్తున్నాయి!



దీనికి ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంటే కాంగ్రెస్ పార్టీ కవితను అడ్డంపెట్టి పూర్తిగా కేసీఆర్ పార్టీని బొంద పెట్టాలన్న ఆలోచనతో వచ్చిందని కొందరు అభిప్రాయపడితే, మరికొందరు లేదు లేదు తెలంగాణ ఉద్యమంలో అవకాశాలు దక్కని నిరాశవాదులు ఉద్యమకారులు కేసీఆర్ ప్రభుత్వంలో ఆదరణకు నోచుకోలేని వాళ్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రెండేళ్లుగా బాధపడుతున్న వాళ్లు ప్రతి ఒక్కరు ఇవ్వాలా కల్వకుంట్ల కవితకు మద్దతుగా వస్తున్నారని అందుకే రాజకీయ పార్టీ పెడుతున్నామని కవిత అనుచరులు చెప్పుకొస్తున్న అందులో ఆలోచింప చేసేది మాత్రం తానే నాయకురాలిగా ఉండాలన్న సంకల్పం బలంగా కనిపిస్తోంది.

శాసనమండలిలో మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలకు నాయకుడే అంటూ ప్రాంతీయ పార్టీలను ఏర్పాటు చేసిన వ్యక్తులపైనే ఉంటుంది అన్నట్టుగా అభిప్రాయాన్ని తెలియజేస్తూ ఉదాహరణకు తెలుగుదేశం పార్టీ టిఆర్ఎస్ పార్టీ అంటూ తాను ఓ పార్టీ పెట్టబోతున్నాను అని చెప్పడంలో ఆంతర్యం ఏమిటి... అంటే తాను తెలంగాణ రాష్ట్రంలో నూతన పార్టీగా ఏర్పడి తెలంగాణ ఆత్మ గౌరవ నినాదాన్ని మరొక్కమారు మరో కొత్త రూపంలో చూపిస్తూ అధికారంలోకి రావాలని తహతహలాడమే కదా. అధికారంలోకి వచ్చిన తర్వాత నాయకురాలిగా జీవితాంతం చరిత్ర పుటల్లో సుదీర్ఘంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలనే కదా... తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన తర్వాత దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పినా కేసీఆర్ ఆ దిశగా విఫలమయ్యారు. తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని తన కొడుకును కేటీఆర్ ను కవితను పార్టీలో కలుపుకొని ఇద్దరినీ సమానంగా చూస్తూ అవకాశాలను కూడా అందించారు. కానీ తెలంగాణ రాష్ట్ర సమితి పూర్తిగా పేరు మారిపోయిన తర్వాత అధికారం కోల్పోయిన తరుణంలో కల్వకుంట్ల కవిత ఈడీ కేసులను ఎదుర్కొని ఒంటరిగానే పోరాడి కష్టకాలంలో తన పోరాట పటిమను నిరూపించుకుంది. ఇక అదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఎన్ని కేసులైనా నన్ను ఒంటరిదాన్ని చేశారు అది మా పార్టీ వాళ్లే కేసిఆర్ నాయకుడికి కష్టాలు వచ్చినప్పుడు ఒక్కరు కూడా మాట్లాడలేదు అలాగే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రతిరోజు కేసీఆర్ ను తిడుతున్న ఒక్కరు కూడా మా పార్టీ వాళ్లు మాట్లాడటం లేదు అంటూ అసనాన్ని వ్యక్తం చేస్తూ ఇలాంటి వాళ్ళతో నా నేను ఇన్ని రోజులు కలిసి ఉంది వీళ్ళు చేసింది ఎంత అవినీతి అంటూ మండల సభ సాక్షిగా చెప్పడం దేనికి సంకేతం.. ఇన్ని రోజులు అదే పార్టీలో ఈమె అధికారాన్ని చలాయించలేదా. మరి అప్పుడు గుర్తు రాలేదా.




కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

ఇప్పుడే ఎందుకు ఇవన్నీ మాట్లాడుతుంది అంటే ఆ కుటుంబం నుంచి మళ్లీ అధికారం దక్కించుకోవాలి అంటే మళ్ళీ తెలంగాణ ప్రజలను సెంటిమెంటుతో అగ్గి రాసేసి అధికారంలోకి రావాలని చూడడమే కాదా... తెలంగాణ ప్రజలు తెలంగాణ అనే ఒక పదాన్ని ఉచ్చరిస్తే చాలు అందరూ మా వైపు తిప్పుకుంటారనే వెర్రి ఆలోచనే కాదా...

కవిత కుటిల పన్నాగాలు శాసనమండలి వేదికగా జరిగిన తీరు చూస్తుంటే రాను రాను ప్రజాస్వామ్యానికి విలువ లేకుండా పోతుంది అని చెప్పడంలో సందేహం లేదు. వందలసార్లు రాజ్యాంగాన్ని తిరిగి నిర్మించుకున్న అన్ని పార్టీలు దీనిపై దీనికి కారకులు గానే మిగులుతారు... కవిత ఎలాగైనా తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కావాలన్న సంకల్పం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. ఆ దిశగా ఎక్కడ చూసినా కవిత కాబోయే ముఖ్యమంత్రి అన్న వాదోప వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఇదంతా కేసీఆర్ కావాలనే గేమ్ నడిపిస్తున్నాడని కొందరు అంటుంటే కాదు కాదు కాంగ్రెస్ పార్టీ కవితను ముందు పెట్టి బిఆర్ఎస్ పార్టీని నామరూపలు లేకుండా చేస్తుంది అని మరికొందరు మా పోతున్నారు. ఏది ఏమైనా కల్వకుంట్ల కవిత ఒక ఫైర్ బ్రాండ్. తన మాట తన వాగ్దాటి తన నడక తన సంకల్పం పూర్తిగా తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ఒక మొండి వైఖరితోనే కవిత రాజకీయంలో అడుగు ముందుకేస్తోంది. రాజీపడే అవకాశం లేదు అని చెప్పుకొచ్చిన కవిత తెలంగాణలో తాను పెట్టబోయే కొత్త పార్టీ భవిష్యత్తు పూర్తిగా తెలంగాణ ప్రజలే న్యాయ నిర్ణయితలుగా న్యాయాన్ని తీర్పు తీర్చేయాలి. తెలంగాణ రాష్ట్రం అంటే అధికారం చలాయించే నాయకులది కాదు ఇది తెలంగాణ ప్రజలది అన్న నిర్వచనాన్ని తెలంగాణ ప్రజలు తెలంగాణ స్వరూపాన్ని తామే నిర్మించుకోవాలి. అంతేకానీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంది రావుల కోసము రెడ్ల కోసమో కాదు ఇది తెలంగాణ ప్రజల కోసం అన్న నగ్న సత్యాన్ని ప్రజలు ఈ నాయకులకు కనువిప్పు కలిగేలా నడుచుకోవాలి...

## ఐయామ్ సేల్స్‌మ్యాన్ ఆఫ్ ద ఇయర్



- డొనాల్డ్ ట్రంప్
- సుంకాలు, వాణిజ్య ఉద్రిక్తతలు & రష్యన్ చమురు

జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 7 :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తన పదవీకాలంలో అమెరికా భారత సంబంధాలపై మరోసారి స్పందిస్తూ కీలక విషయాన్ని వెల్లడించారు. తనను తాను సేల్స్‌మ్యాన్ ఆఫ్ ద ఇయర్ అని, తాను భారతదేశానికి అపాచీ హెలికాప్టర్లు విక్రయించానని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తనను చూసేందుకు వచ్చిన మోదీ రక్షణ రంగానికి సంబంధించిన 68 అపాచీ హెలికాప్టర్లు ఆర్డర్ ఇచ్చారని చమత్కరించారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యపరమైన వివాదాలు, భారత ప్రధాని నరేంద్ర మోదీతో తన వ్యక్తిగత సంబంధాలు, రక్షణ రంగంలో ఆలస్యంపై ట్రంప్ మాట్లాడారు. డిఫెన్స్ రంగానికి చెందిన సైనిక పరికరాల కొనుగోలు గురించి మాట్లాడుతూ.. భారతదేశం అపాచీ హెలికాప్టర్ల కోసం సంవత్సరాలుగా వేచి చూస్తోందని, తాను అది చేసి చూపించానని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత అధికారులు తనకు చెప్పిన ప్రకారం, అపాచీ హెలికాప్టర్ల కోసం ఈ నిరీక్షణ దాదాపు 5 సంవత్సరాలు కొనసాగిందని, కీలకమైన రక్షణ భాగస్వామికి ఇది సహేతుకం కాదని తాను భావించినట్లు తెలిపారు. ఈ సమస్యను వేగంగా పరిష్కరిస్తున్నారని, భారతదేశం 68 అపాచీ హెలికాప్టర్లకు ఆర్డర్ చేసిందని ట్రంప్ పేర్కొన్నారు. స్నేహపూర్వక దేశాలు కీలకమైన రక్షణ పరికరాల కోసం చాలా కాలం నుంచి ఎదురుచూస్తుండగా, కొనుగోలు వ్యవస్థల్లో సంస్కరణలు అవసరమని ట్రంప్ అభిప్రాయపడ్డారు. భారతదేశం వంటి దేశాలు, ఇప్పటికే ఆమోదించిన పరికరాల కోసం డెలివరీలో జాప్యం ఎదుర్కోకూడదని అన్నారు.నేను కింగ్ లాంటివాడ్ని. అందరి కంటే ఎక్కువ బోయింగ్ విమానాలను నేను విక్రయించాను. వారు నాకు 'సేల్స్‌మ్యాన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇచ్చారు. నేను చరిత్రలో బోయింగ్ సేల్స్‌మ్యాన్ గురించి అడిగాను. చరిత్రలో ఏ మనిషి కంటే ఎక్కువ బోయింగ్ విమానాలను విక్రయించలేదు. బహుశా వెయ్యికి పైగా అమ్మాను. కానీ వారు విమానం పొందడానికి మూడు, నాలుగు సంవత్సరాలపాటు ఎందుకు వేచి ఉండాలి? వారు వెంటనే వాటిని పొందాలి' అన్నారు.అమెరికా ఏరోస్పేస్ ఎగుమతులను, ముఖ్యంగా బోయింగ్‌కు సంబంధించిన వాటిని ప్రోత్సహించడంలో తన పాత్రను ట్రంప్ ప్రస్తావించారు. . చరిత్రలో మరెవరూ చేయలేని విధంగా అందరికంటే ఎక్కువ బోయింగ్ విమానాలను విక్రయించానని, 'సేల్స్‌మ్యాన్ ఆఫ్ ది ఇయర్'గా కూడా తనను పిలుస్తున్నారని తెలిపారు. అపాచీ డెలివరీలలోనే కాకుండా, F35 వంటి అధునాతన ఫైటర్ జెట్ లలో కూడా ఆలస్యంపై విమర్శించారు. ఇటువంటి సుదీర్ఘ సమయాలు, రక్షణ భాగస్వామ్యాలలో విశ్వాసాన్ని, సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయని ట్రంప్ వాదించారు. ప్రధాని మోడీ వ్యక్తిగతంగా ఈ ఆలస్యాలపై ఆందోళన వ్యక్తం చేశారని, వారి బలమైన వ్యక్తిగత సంబంధం సున్నితమైన విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు.

**సుంకాలు, వాణిజ్య ఉద్రిక్తతలు & రష్యన్ చమురు**

రక్షణ రంగం దాటి, ట్రంప్ సుంకాలు, వాటి ఆర్థిక ప్రభావం గురించి మాట్లాడారు. అధికారులు తరువాత $39 బిలియన్ల అదనపు ఆదాయాన్ని కనుగొన్నారని, ఇది మొదట లెక్కలోలేదని, ఊహించిన దానికంటే ముందుగానే సుంకాలు అమలులోకి రావడమే దీనికి కారణమని వివరించారు. అమెరికా సుంకాల ద్వారా సుమారు $650 బిలియన్లు వసూలు చేసిందని, దీనిని ఆర్థిక స్థితిస్థాపకత, జాతీయ భద్రత రెండింటితోనూ ముడిపెట్టారు. రష్యాతో ముడి చమురు కారణంగా భారత్ పై అధిక సుంకాలు విధించిన కారణంగా మోదీ తనపై అసంతృప్తిగా ఉన్నారని ట్రంప్ చెప్పుకొచ్చారు.

## ఢిల్లీకి చంద్రబాబు

డిన్నర్ మీటింగ్ కోసం సమయం కేటాయించడం రాజకీయ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. ఫిబ్రవరిలో ప్రవేశ పెట్టనున్న కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి సంబంధించిన అత్యంత కీలకమైన అంశాలను నేరుగా పవర్ సెంటర్ వద్దే తేల్చుకోవాలనేది బాబు మాస్టర్ ప్లాన్‌గా కనిపిస్తోంది. ఈ పర్యటన వెనుక ఉన్న అంతర్గత వ్యూహాలను పరిశీలిస్తే కీలక అంశాలు కనిపిస్తున్నాయి.సాధారణంగా బడ్జెట్ ప్రతిపాదనలు ఆర్థిక శాఖ పరిధిలోకి వస్తాయి. కానీ, కేంద్ర ప్రభుత్వంలో అమిత్ షా పాత్ర అత్యంత కీలకం. ఆయన ఒక అంశంపై గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అది ఆర్థిక శాఖలో వేగంగా ముందుకు కదులుతుంది. అందుకే అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులు, పోలవరం ప్రాజెక్టుకు రెండో దశ నిధుల విడుదల వంటి అంశాలను నేరుగా హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లి, బడ్జెట్‌లో భారీ కేటాయింపులు జరిగేలా చూడటమే బాబు ప్రధాన లక్ష్యం. పోలవరం ప్రాజెక్టుపై గతంలో ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్ గడువు జూన్ 2026తో ముగియనుంది. ఈ లోపే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి, భూసేకరణ మరియు పునరావాస ప్యాకేజీల కోసం సుమారు 1,700 కోట్లు తక్షణమే విడుదల కావాల్సి ఉంది. బడ్జెట్‌లో ఈ నిధుల కోసం ప్రత్యేక నిబంధనలను పొందుపరిచేలా అమిత్ షాతో ఆయన చర్చించే అవకాశం ఉంది.

ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దశాబ్దం దాటినా ఇంకా పెండింగ్‌లో ఉన్న రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాలకు నిధులు వంటి అంశాలను చంద్రబాబు వదిలిపెట్టడం లేదు. ముఖ్యంగా 16వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతపై అమిత్ షా ద్వారా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని చూస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టాలంటే కేంద్రం నుంచి పెద్ద ఎత్తున స్పెషల్ ప్యాకేజీ లేదా గ్రాంట్స్ అవసరమని ఆయన వాదిస్తున్నారు.తమిళనాడులో విజయ్ రాజకీయాల్లోకి రావడం, అమిత్ షా అక్కడ పావులు కదుపుతుండటం వంటి పరిణామాలు దక్షిణాది రాజకీయాల్లో వేడిని పెంచాయి. ఈ కారణంగా పొరుగు రాష్ట్రాల రాజకీయాలు , ఎన్డీఏ కూటమిలో ఏపీ ప్రాముఖ్యతపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. హడావుడిగా వెళ్లడం వెనుక కేవలం నిధులు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై కేంద్రానికి ఒక స్పష్టమైన రిపోర్ట్ ఇవ్వడం కూడా బాబు వ్యూహంలో భాగమేనని అంచనా వేస్తున్నారు.

**డిన్నర్ మీటింగ్: స్నేహపూర్వక బేరసారాలు**

అమిత్ షాతో డిన్నర్ అంటే అది కేవలం భోజనం మాత్రమే కాదు, ఒక గంటా రెండు గంటల పాటు ఏకాంతంగా చర్చలు జరిపే అవకాశం. అధికారిక భేటీల కంటే ఇలాంటి డిన్నర్ మీటింగ్స్ లో క్లిష్టమైన సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని చంద్రబాబు నమ్ముతారు. అందుకే ఢిల్లీ వెళ్లి, పనులు ఖరారు చేసుకుని, రాత్రికి రాత్రే తిరిగి రావడం బాబు 'స్పీడ్'కు నిదర్శనం

# ఉత్తమ విద్య అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

- ప్రభుత్వ పాఠశాలలో వంటగదిని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 07:**



పాఠశాలలకు మౌలిక సదుపాయాలతోనే విద్యార్థులకు అత్యుత్తమ విద్య లభిస్తుందని... పాఠశాలల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరి గుట్ట పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగదిని ఆయన ప్రారంభించారు. నూతన వంటగదితో మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. స్వయంగా కొంత మంది విద్యార్థులకు వడ్డించారు. పోషక ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అధ్యాపకులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలకు త్వరలోనే ప్రహరీ గోడ నిర్మిస్తామని సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు స్టేజి వేదిక కూడా నిర్మిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి శరత్ యామిని, మండల ఏఈ పూర్ణచందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుడుగు జీవన్ రెడ్డి, ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, కాటబత్తిని ఆంజనేయులు, ఎరుకుల హేమేందర్, పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, బందారపు బిక్షపతి, సయ్యద్ సలీం, బరిగె రామచందర్, వంగపల్లి అరుణ్ కుమార్, గుండు నర్సింహా, మొలుగు శ్రీరాములు పాల్గొన్నారు.

## కాలుష్యకోరల్లో చిక్కుకొనిన ప్రజానీకాన్నీ కాపాడడండి

- హిందూజా బొగ్గు లారీలు, దూళి లారీల కాలుష్యం అరికట్టాలి
- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి డిమాండ్

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలంలో హిందూజా, ఎన్టిపిసి బొగ్గు లారీలు కాలుష్యం ధూళి కాలుష్యం నుంచి ప్రజలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో నిరసన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అధిక లోడ్లతో ప్రయాణిస్తున్న లారీ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని కాలుష్యం అరికట్టాలని హిందూజా బొగ్గు లారీలు అధిక లోడులతో వెళ్లడం వలన బొగ్గు రోడ్లపై పడి దుమ్మి ధూళి ఈ ప్రాంత ప్రజలపై ఎగిసిపడుతుందని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లంకెలపాలెం, పరవాడ మండల పరిషత్ జంక్షన్, పరవాడ సినిమా హాల్ జంక్షన్, ఊటగడ్డ, ప్రాంత ప్రజలు ఈ దుమ్మీ ధూళి కాలుష్యంతో కాలుష్య కోరల్లో చిక్కుకొని అల్లాడిపోతున్నారని వెంటనే ప్రభుత్వం అధిక లోడుతో ప్రయాణిస్తున్న బొగ్గు లారీలు, ఎన్టిపిసి దూళి లారీలపై కఠిన చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని, రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, హిందూజా యాజమాన్యంపై పై క్రిమినల్ కేసు నమోదు చేసి ఈ ప్రాంత పర్యావరణాన్ని కాపాడాలని గని శెట్టి కోరారు.

భవిష్యత్తులో బొగ్గు లారీలు దూళి లారీలు కాలుష్యంపై దీక్షలు చేపడతామని గనిశెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కేనాయుడు, శ్రీను, అప్పారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి

**జయభేరి, తుర్కపల్లి, జనవరి 07 :**

గ్రామాల అభివృద్ధికి ప్రజలు అధికారులు సహకరించాలని సర్పంచులు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా చివరి రోజు ముగింపు సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అందుకు అధికారులు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చదువుతోనే తగిన గుర్తింపు వస్తుంది

**జయభేరి, తుర్కపల్లి, జనవరి 07 :**



సమాజంలో చదువుతూనే తగిన గుర్తింపు వస్తుందని సర్పంచ్ సోమోల వెంకటేశం అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోమోల వెంకటేష్ మాట్లాడుతూ చదువును మించిన ఆస్తి లేదని, తల్లిదండ్రులు పిల్లల చదువుపట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. పిల్లలు ఉపాధ్యాయుల సలహాల ప్రకారం చదువుకొని ముందుకు సాగాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థులు శక్తి పద్యాలు ఉంటాయని వాటిని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సోమల కల్పన పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభ్యాస దీపికలు అందజేశారు. విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు అందించి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా బబ్బురి



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 07 :**

తుర్కపల్లి మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా గొల్లగూడెం గ్రామ ఉపసర్పంచ్ బబ్బూరి సాయికుమార్ ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ లోక్య నాయక్ నాగాయపల్లి, వంగరి ప్రసాద్ రుస్తాపురం, ప్రధాన కార్యదర్శిగా నాగాయపల్లి శ్రీరాములు ఇబ్రహీంపురం, కార్యదర్శిగా లాహోరి సుమన్ రాంపూర్, కోశాధికారిగా తాడికొండ నరసింహులు వీరారెడ్డిపల్లి, సహాయ కార్యదర్శిలు గుగులోతు ఇస్మాయిల్ బిలియా తండ, కొండబోయిన శ్రీశైలం గోపాలపురం, రావుల లతా మహేష్ పల్లె పహాడ్ లను ఎన్నుకున్నారు.

## మండల సర్పంచుల సంఘం కార్యనిర్వహణ కార్యదర్శిగా సీపీఐ పార్టీ సర్పంచ్ శ్రీను

- అభివృద్ధి పనులు చేసి పదవికి న్యాయం చేయాలని శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జయభేరి, షాద్ నగర్, జనవరి 07 :**



రంగా రెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం సర్పంచుల సంఘం కార్యనిర్వాహన కార్యదర్శిగా దేవుని బండ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మూడవత్ శ్రీను ఎన్నికయ్యారు. ఫరూక్ నగర్ మండల సర్పంచ్ల సంఘం ఎన్నిక సందర్భంగా శ్రీనుకు ఈ అవకాశం దక్కింది. మండలంలో అత్యధిక మెజార్టీ సాధించిన సర్పంచులలో ఆయన ఉన్నారు. మంగళవారం నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ఈ అవకాశం దక్కింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు శ్రీనుని సన్మానించారు. వీరందరూ మరింత రాజకీయంగా రాణించాలని గొప్ప పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు అదే విధంగా ఫరూఖ్ నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడుగా ఎన్నికైన ర్యాకల శ్రీనివాస్, ఫరూఖ్ నగర్ మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ కార్యదర్శి శివారెడ్డి లను ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం.

## పదవి బాధ్యత స్వీకరణ మహోత్సవ కార్యక్రమం

- సోదా రామకృష్ణ



**జయభేరి, పరకాల, జనవరి 07:**

బుధవారం హనుమకొండలోని డిసిసి భవన్ లో కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పదవి బాధ్యత స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛ ఇచ్చి వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ. రామకృష్ణ తో పాటుగా ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బండి శ్రీధర్, మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు శ్రీధర్, పసుల శ్రీనివాస్, బొచ్చు జెమిని, కుమార్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, రాజు నాయక్

**జయభేరి, షాద్ నగర్, జనవరి 07 :**



అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడి పూజ. రంగా రెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం ఇంకట్ రెడ్డి పల్లి గ్రామం, పుసల్ తండాలో అయ్యప్ప స్వామి 18 మెట్ల పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి పూజలో భక్తులు మేము స్వామి వారి పాల్గొనడం మా అదృష్టం గా బావిస్తున్నాము అన్నారు. భక్తులు అలాగే స్వాములను సన్మానం చేసి పదవివందనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, గ్రామ సర్పంచ్ మాలవత్ రమేష్ నాయక్, గురు స్వామి బి. కిషన్ నాయక్, గురు స్వామి అంబర్ సింగ్, స్వాములు; రాజు నాయక్, శ్రీదర్, రాజు సాయి, సోనూ, నరసింహ, రవి, వంశీ, దేవ్యా, తావు నాయక్, లక్ష్మణ్, పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే నివాసంలో వినతి పత్రం

**జయభేరి, కాప్రా :**

సుబ్రహ్మణ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి బోగారంపేట మాట్లాడుతూ, సుబ్రహ్మణ్య నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, తాగునీటి సమస్య, రోడ్ల దుస్థితి, వీధి దీపాల కొరత వంటి సమస్యల వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో మురుగు నీరు రోడ్లపై నిలిచిపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీలో తక్షణమే డ్రైనేజీ పనులు చేపట్టాలని, దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేసి సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని, తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని అధికారులను కోరారు. అలాగే వీధి దీపాలు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో భద్రతను పెంచాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, శంకర్ బాబు, భాస్కర్ రావు, నాగేందర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నాగార్జున్ రెడ్డి పాపట్ల, ప్రధాన కార్యదర్శి శ్రీ హరి ఎల్లా, సంయుక్త కార్యదర్శి వెంకటేష్ కురా, ఖజానాదారు కృష్ణ రాజేశ్వర రావు సురేతో పాటు కార్యవర్గ సభ్యులు వెంకట నాగేంద్ర కుమార్ అలెన్న, వెంకట రాంబాబు యల్లబండి పాల్గొన్నారు.

## స్థానికులతో ఎమ్మెల్యే ముఖాముఖి



**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం చర్ల పల్లి డివిజన్ పరిధిలోని కృష్ణారెడ్డి నగర్ ప్రాంతంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రాంతంలో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై అధికారులను అడిగి తెలుసుకొని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి జరగాలన్నదే నా లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కాలని వాసులు BRS పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "కృష్ణ ప్లే స్కూల్" భవన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రాథమిక విద్యకు ఇలాంటి విద్యాసంస్థలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్లే స్కూల్ స్థాయిలోనే నాణ్యమైన విద్య, సంస్కారాలు అందించడం ద్వారా సమాజానికి మంచి పౌరులను అందించవచ్చని తెలిపారు. విద్యారంగంలో సేవాభావంతో ముందుకు వస్తున్న కృష్ణ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి గారు, కృష్ణ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ప్లే స్కూల్ & థెరపీ సెంటర్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## పాడి పశువుల గర్భకోష ఉచిత చికిత్స శిబిరం

- తెలంగాణ పశు గణాభివృద్ధి వారి తెలంగాణ పశు వైద్య పశు సాంవర్ధక శాఖ



**జయభేరి, సైదాపూర్ :**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల్ దుద్దనపల్లిలో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోపాలమిత్ర క్యాంప్ దుద్దెనపల్లి గ్రామంలోనిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఉడిగె విజయ రాజశేఖర్ ఉపసర్పంచ్ కొమ్ముల రాజు ప్రారంభించారు పాడిపశువులకు గర్భకోశవ్యాధులకు ఉచిత చికిత్సమరియు లేగదూడలకు నట్టల నివారణ మందులు త్రాగిపించారు ఇతర పాడి పశువుల వ్యాధులకు చికిత్సలు చేసిమందులు పంపిణీ చేశారు పాడి పశువులకు పచ్చిమేత దానా ఎండుమేత సమీకృత పాలలో ఇచ్చినట్లయితే పశువులు క్రమం తప్పకుండా చూడి నిలిచి పాల దిగుబడి పెరిగి పాడి రైతులు ఆర్థికంగా లాభం పొందవచ్చునని పశువైదులు సూచించారు ఇట్టి కార్యక్రమంలో పశు వైద్యులు Dr విజేందర్ రావు Dr భాగ్యలక్ష్మి గార్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రావుల శ్రీనివాస్ కరీంనగర్ పాలకేంద్రం దుద్దనపల్లి అధ్యక్షులు కుతాటి వెంకటయ్య గోపాలమిత్ర సూపర్వైజర్ S రాంరెడ్డి గోపాలమిత్రులు తాల్లపల్లి శ్రీనివాస్ శరత్ సిబ్బంది సమ్మిరెడ్డి లక్ష్మణ్ పాడిరైతులు పాల్గొన్నారు

## నాగులపల్లి వాటర్ మ్యాన్ రాజు మరణం బాధాకరం

- రోజు పలకరించే రాజు గొంతు మూగబోయింది

**జయభేరి, షాద్ నగర్, జనవరి 07 :**

రాజు కాదు! అతను నాగులపల్లిలో రారాజుల పేరు పొందిన వాటర్ మ్యాన్ మహంకాళి రాజు. రోజు గ్రామములో నీళ్లు సప్లై చేస్తూ అమ్మ అక్క అన్న అని ఆప్యాయంగా పిలిచే గొప్ప వ్యక్తిగా పేరొందాడు. అలాంటి వ్యక్తి బుధవారం ఉదయం అనారోగ్యంతో మరణించాడు. మరణ వార్తవిన్న ప్రతి ఒక్కరూ కన్నీరు కార్చారు. రాజు రోజు ఉదయం పాలు వార్డులలో పర్యటిస్తూ నీళ్లను సప్లై చేసేవాడు. ఉన్న ప్రతి ఇల్లు తన ఇల్లులా భావించి ముచ్చటించే వ్యక్తి. గ్రామంలో వాటర్ మ్యాన్ రాజు అంటే తెలీని వారు ఉండరేమో! ప్రతి కడపలో తనకు అన్ని వన భోజనాలే. మరణించిన రాజుకు గ్రామ పెద్దలు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మాజీ నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు యువకులు మహిళలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# భూపాలపల్లి జిల్లాను తీసివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి

- వాడలో తిరిగితే మున్సిపల్ అధికారుల అలసత్వం కనిపిస్తుంది...

**మాజీ ఎమ్మెల్యే గండ్ర**

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి :**



బస్తీబాటకార్యక్రమంలో భాగంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు కార్లమార్క్స్ కాలనీ లో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...భూపాలపల్లి ప్రాంతంలో గతంలో మంచినీటి సమస్య ఏ స్థాయిలో ఉందో అందరికీ తెలుసు. ఆ పరిస్థితిని గమనించి, పూర్తి స్థాయిలో సమస్యకు పరిష్కారం చూపిన నాయకత్వం కేసిఆర్ దే అని చెప్పక తప్పదు. ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గోదావరి జలాలు అందుతున్నాయంటే, అది కేసిఆర్ దూరదృష్టి గల పాలన ఫలితం. అదే విధంగా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాను ప్రతి ఇంటికీ అందించిన ఘనత కూడా కేసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుంది. కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేసిన ప్రభుత్వం ఇది. ఒకప్పుడు చిన్న గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న భూపాలపల్లి ఈరోజు జిల్లా స్థాయికి ఎదగడం, ఒక ఎస్పీ, ఒక కలెక్టర్‌తో పరిపాలన కొనసాగించగలగడం ఇవన్నీ కేసిఆర్ పాలనలో సాధ్యమయ్యాయి. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విజ్ఞులైన భూపాలపల్లి పట్టణ ప్రజలు, జిల్లా ప్రజలు గమనించాలి. ఇలాంటి ప్రజావిరుద్ధ నిర్ణయాలకు భూపాలపల్లి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఈరోజు ఎంతైనా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 33 జిల్లాలు ఏర్పాటు చేసి ఇప్పటికే పది సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇంత కాలం తర్వాత మళ్లీ జిల్లాలపై కొత్త ముచ్చట్లు ఎందుకు తెరపైకి తెస్తున్నారు? దీని వెనుక ఉద్దేశ్యం ఏమిటి? అనే ప్రశ్నలకు ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేయాల్సిన అవసరం ఉందని భూపాలపల్లి ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో గెలవడం కోసం ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ ఈరోజు అమలయ్యాయా అని ప్రజలు ఆలోచించాలి. ఇక్కడ ఉన్నా ఆడబిడ్డలను అడుగుతున్న నెలకు రూ.2500 ఇస్తామని చెప్పిరు కదా, ఇప్పటివరకు ఆ హామీ నెరవేరిందా?

వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని ప్రకటించారు, అది ఎక్కడ అమలైంది...?

హామీలు ఇవ్వడం కాదు వాటిని అమలు చేయడమే అసలైన పాలన. భూపాలపల్లి ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు, అవసరమైతే సరైన సమయం లో సరైన సమాధానం ప్రజాస్వామ్య బద్ధంగా బదులు ఇస్తారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేను ఇక్కడ మాటలతో కాలయాపన చేయడానికి రాలేదు.వాస్తవాలను మీకు చెప్పడం కొరకు వచ్చా.. మన ముందే మీడియా మిత్రులు ఉన్నారు. ప్రజల గొంతును బయటకు తీసుకెళ్లే బాధ్యత ఈరోజు మీడియాపై కూడా ఉంది. ఈరోజు ప్రజల సమస్యలకు ఏ విధమైన పరిష్కారం చేయకుండా, అహంకారంతో, దురహంకార ధోరణితో పాలన సాగిస్తే ఈ నియోజకవర్గంలో వ్యవస్థ నడవదు అని స్పష్టంగా హెచ్చరిస్తున్నాం.

ప్రజలను నిర్లక్ష్యం చేసి పాలన కొనసాగించడం ఇక సాధ్యం కాదు.రేపో మాపో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి ఇక్కడ ఉన్నా కొంతమంది నాయకులు ఇందిరమ్మ ఇళ్ళ లిస్ట్, పెన్షన్ లిస్ట్ తయారు చేసుకోని ఇగో ఎమ్మెల్యే సార్ సంతకం పెట్టిండు ఇగ మాకు ఓటు వేస్తె ఈ లిస్టులో పేరు ఉంటది లేదంటే నీకు ఏ పథకం రాదు అని బెదిరిస్తారు.

మీరు భయపడవద్దు వచ్చిన వాళ్ళని గల్లా పట్టి గత రెండు ఏండ్లుగా ఎందుకు చేయలేదని మీరు ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.అందుకే సోదర సోదరీమణులు ఈ విషయంపై ఆలోచన చేయాలి. ఈ 24వ వార్డులో గతంలో సీలింగ్ సర్ప్లస్ భూముల్లో మీరు అందరూ ఇళ్లను నిర్మించుకున్న సమయంలో, నేను ప్రభుత్వంతో పోరాడి మీ అందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ జరిగేలా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. ఆ పోరాటాల ఫలితంగానే ఈ రోజు మీ హక్కులు మీకు వచ్చాయి, ఈ కాలనీలో మంచి అభివృద్ధి చెందడంతో పాటు మీ భూములకు మంచి ధరలు ఉన్నాయి. కాబట్టి అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని ఆలోచన చేయాలి. కేసీఆర్ తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేసి భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఈ రోజు భూపాలపల్లి జిల్లాలో అభివృద్ధి ఎలా ఉందో ప్రతి ఒక్కరూ వచ్చి చూడవచ్చు. కలెక్టర్ కార్యాలయం కావచ్చు, డిగ్రీ కళాశాల కావచ్చు, జూనియర్ కళాశాల కావచ్చు, అంతేకాదు ఒక మెడికల్ కాలేజ్ కూడా భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతానికి రావడం అంటే ఇది చిన్న విషయం కాదు. గతంలో కేవలం ఒక సెంటర్‌గా ఉన్న భూపాలపల్లి, ఈ రోజు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో కూడిన వైద్య సేవలు అందించే స్థాయికి ఎదిగింది. ఇలాంటి గొప్ప విద్యా వైద్య సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమయ్యాయి అనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కాబట్టి మీరందరూ కూడా ఒకసారి ఆలోచన చేయాలి. గతంలో మొదలై ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మీకందరికీ తెలుసు. ఈ రోజు అంబేద్కర్ సెంటర్‌లో జరుగుతున్న కార్యక్రమాలను, అలాగే ఈనాడు పత్రికలో వచ్చిన వార్తలను గమనించాలి. భూపాలపల్లి పట్టణాభివృద్ధి కోసం నేను తెచ్చిన నిధులకు శంకుస్థాపనలు వేస్తావ్, టెండర్ పిలిచి పనులు ప్రారంభం అయిన వాటిని నీకు కాంట్రాక్టర్ మర్యాద చేయలేదని ఆ పనులు క్యాన్సిల్ చేసి నీ ఊరికి తీసుకెళ్ళి పట్టణాభివృద్ధిని అడ్డుకుంటున్నావ్. నిజంగా భూపాలపల్లిని అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కొత్త నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్. ఈ రోజు ఈ ప్రభుత్వంలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. వ్యవసాయం చేసుకునే రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు. సాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు కూడా రైతులను వేధిస్తున్నాయి. ఈ కష్టాలు పోవాలంటే రైతుబంధు పథకం మళ్లీ అమలులోకి రావాలి అంటే, ఈ రోజు అధికార పార్టీ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు కాబట్టి రైతులకు న్యాయం జరగాలంటే అధికార పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్‌ను, కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలి. అప్పుడే రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.



## మండల ఉపసర్పంచ్ ల ఫోరం

- అధ్యక్షుడిగా దుంబాల వెంకట్ రెడ్డి

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 07 :**

యాదగిరిగుట్ట మండలం ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా దుంబాల వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలంలోని ఉప సర్పంచ్ లు సమిష్టిగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నిక అనంతరం యాదగిరిగుట్ట మండల ఉపసర్పంచ్ లతో కలిసి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో యాదగిరిగుట్ట మండల అభివృద్ధి,గ్రామాల సమస్యలు,ప్రజల అవసరాలపైన చర్చించారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నూతనంగా ఎన్నికైన దుంబాల వెంకట్ రెడ్డికి అభినందనలు తెలుపుతూ ఉప సర్పంచ్ ల సమిష్టి కృషితో యాదగిరిగుట్ట మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు.

## డ్రగ్స్ గంజాయి వాడకంపై దుష్ప్రభావాలు విద్యార్థులకు అవగాహన



**జయభేరి, పరవాడ :**

పరవాడ మండలం పెద్దమూసిడివాడ గ్రామంలో ఉన్న చైతన్య భారతి స్కూల్‌లో బుధవారం పరవాడ పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమణ, స్కూల్ ఉపాధ్యాయులు మరియు సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ అవగాహన సమావేశంలో ఎస్.ఐ. కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, మంచి అలవాట్లు పెంపొందించుకుని సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచనలు చేశారు.



## ఉచిత నట్టాల నివారణ మందుల పంపిణీ



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 07 :**

తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండ లో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోతు మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్రెల కాపర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామంలో 422 మేకలు, గొర్రెలకు మందులను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రాఘవేంద్ర, శంషాద్దీన్, గొర్రెల మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

## భూసార పరిరక్షణ గూర్చి విద్యార్థులకు అవగాహన



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 07 :**

తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్లో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు భూసార పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ సంచాలకులు శాంతి నిర్మల మాట్లాడుతూ భూసార పరీక్షల ప్రాముఖ్యత గూర్చి వివరించినట్లు తెలిపారు.ఎంపిక చేయబడ్డ విద్యార్థులకు మట్టి నమూనా తీయడం, రిజిస్ట్రేషన్, శాంపిల్ను ప్రయోగశాలలో విశ్లేషణ చేసి సాయిల్ హెల్త్ కార్డు జనరేట్ చేయడం పై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణ మాఫీ చేయట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై హైకోర్టులో పిటిషన్

**జయభేరి, హైదరాబాద్ :**

రూ.2 లక్షల లోపు రుణం ఉన్నవారికి రుణమాఫీ చేస్తున్నట్లు జీవో విడుదల చేసినా తనకు రుణమాఫీ కాలేదనిఒక రైతు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసాడు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో తనకున్న వ్యవసాయ భూమిపై, అరూర్ గ్రామంలోని కెనరా బ్యాంకులో నరసింహారెడ్డి అనే రైతు రూ.1.50 లక్షల రుణం తీసుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ చేస్తున్నట్లు జీవో 567 విడుదల చేసిందని, కానీ తన రుణం మాఫీ కాలేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసాడు.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

- మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం బ్రిడ్జితాండలో ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు నేడు ఎమ్మెల్యే బాలునాయక్ సూచన మేరకు స్థానిక సర్పంచ్ మండల సర్పంచులు ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ స్థానిక నాయకులు వార్డు సభ్యులతో కలిసి నేడు భూమి పూజ చేశారు ఈకార్యక్రమం లో వార్డు సభ్యులు స్నేహ వినోద్, ముడవత్ దాసు ,నాగరాజు, కిషన్ ,సంతోష వెంకట్ ,సునీత బద్దు,లక్ష్మీ ప్రశాంత్, కాంగ్రెస్ నేత వడిత్య సేవ్య నాయక్, పంచాయతీ కార్యదర్శి అంబెడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శేశాయి కుంట గ్రామ సర్పంచ్ కు సన్మానం



**జయభేరి, డిండి :**

డిండి మండలం తౌకులాపురం పాఠశాలలో పూర్వ విద్యార్థి శ్రీమతి విస్వప్న శేశాయి కుంట గ్రామ సర్పంచ్ గా విజయం సాధించడంతో తౌకులాపురం సి హెచ్ ఎం రాజేందర్ రెడ్డి తన స్కూలు పూర్వ విద్యార్థిని సర్పంచ్ గా గెలుపొందినందుకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేసినారు మున్ముందు ఇంకా ఉన్నతమైన పదవులు పొందాలని అభినందించి శాలువాలతో పూలమాలతో సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో శేశాయి కుంట హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఏడు గేదేల చోరీ

**జయభేరి, వికారాబాద్ :**

పరిగి మున్సిపల్ పరిధిలో పశువుల దొంగలు రెచ్చిపోయారు. మల్కాపూర్ శివారులో ఒ పొలం వద్ద ఉన్న షెడ్డులోంచి ఏకంగా ఏడు గేదేలను చోరీ చేసారు. బుధవారం ఉదయం పాలు పితకడానికి వచ్చి చూడగా గేదేలు లేకపోవడంతో రైతు అవాక్కైయాడు. ఓ భారీ వాహనం ఆ ప్రాతంలో తిరిగినట్టు ఆనవాళ్లు గుర్తించారు. పశువుల మెడలకు ఉన్న తాళ్ళను కోసి చోరీ చేసినట్లు గుర్తించారు. పాడి రైతు శివానంద్ పోలీసులు ఫిర్యాదు చేసాడు.

## ఏసీబీ వలలో ముగ్గురు అవినీతి తిమింగలాలు మొదట 5లక్షల లంచం డిమాండ్

- రెండున్నర లక్షలకు డీల్
- ముందే లక్షయాభై అడ్వాన్సుగా తీసుకున్న అధికారులు
- లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ

**జయభేరి, షాద్ నగర్, జనవరి 07 :**



ఏసీబీ అధికారుల వలలో ముగ్గురు అవినీతి అధికారులు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం ఈదులపల్లి గ్రామ వ్యవసాయ క్షేత్రంలో ఓ భవన నిర్మాణానికి అనుమతి కోసం ఓ వ్యక్తి దరఖాస్తు చేసుకోవడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి చెన్నయ్య ,ఎంపీఓ తేజ్ సింగ్, ఎంపీడీవో సుమతి, ముగ్గురి సమక్షంలో మొట్ట మొదట ఐదు లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశారు. రెండున్నర లక్షలకు డీల్ కుదుర్చుకోగా ముందే లక్ష యాభై వేల రూపాయలు అడ్వాన్స్ గా తీసుకున్నారు మిగతా లక్ష రూపాయలు బుధవారం నాడు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు సాక్షాత్తు నందిగామ ఎంపీడీవో కార్యాలయంలోనే లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్టార్ హెల్ క్లబ్ మెంబర్ గోవింద్ కిరణ్ కు అరుదైనే గౌరవం మలేషియా పర్యటన

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ వాసి కి దక్కిన అరుదైన గౌరవం స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ గోవిందు కిరణ్ కు మలేషియా పర్యటనతో పట్టాభిషేకం కష్టేఫలి కష్టానికి తగ్గ ప్రతిఫలం తప్పక లభిస్తుంది అనే సామెతను నిజం చేశారు స్టార్ హెల్త్ క్లబ్ మెంబర్ గోవిందు కిరణ్ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన చూపిన నిబద్ధత నైపుణ్యం ఆదర్శప్రాయం. చేసే పనిలో నిమగ్నమైతే, విజయం మన వెంటే సాగినట్లు ఆయన ప్రయాణం నిరూపిస్తుంది. సంస్థ ఆయనను మలేషియా పర్యటనతో ఘనంగా సత్కరించడం తెలుగు వారిగా మనందరికీ గర్వకారణం. ఈ గుర్తింపు ఆయనకు మరిన్ని విజయాలు సాధించడానికి ప్రోత్సాహాన్ని ఇస్తుంది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో జనవరి 9న మలేషియా లో జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు హాజరు కావాలని హైదరాబాద్ బ్రాంచ్ కి చెందిన గోవిందు కిరణ్ కి ఆహ్వానం అందింది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ లో అత్యుత్తమ బిజినెస్ మరియు కస్టమర్స్ కు మంచి సర్వీస్ ఇచ్చినందుకు గోవిందు కిరణ్ కి ఈ అవకాశం లభించినట్లు సీనియర్ సేల్స్ మేనేజర్ వెంకట్ రెడ్డి తెలియజేసినారు. ఈ సందర్భంగా మేనేజర్ యుగంధర్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది అభినందించారు. దేవరకొండ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసినారు.

## పెన్షనర్స్ సేవాసదనం నిర్మాణ నిధికి విరాళం

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ సేవాసదనం మొదటి అంతస్తూ నిర్మాణము నిధికి తన వంతుగా సపావత్ రాము రిటైర్డ్ పంచాయత్ రాజ్ సభ్యులు ఈ రోజు జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, కార్యదర్శి అంకం చంద్రమౌళిలకు అందజేసినారని కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ అన్నారు. ఈ సందర్భంగా దాత రాము మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం దేవరకొండ పెద్దలు తాడిశెట్టి నరసింహ, పంగునూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకుల పల్లి ఐజాక్, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, పడమటి శాంతకుమారి మరియు కార్యవర్గ సభ్యులు ఎంతో శ్రమతో భవన నిర్మాణం పూర్తి చేయుటకు, సభ్యుల లైఫ్ సర్టిఫికెట్స్ సమర్పించుటకు ప్రతిరోజు కార్యాలయంనకు సకాలములో హాజరై సభ్యులకు సేవలు చేయుచున్నారు వారి సేవలను వెలకట్టలేము అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటి సత్యనారాయణ, మారం ఇంద్రారెడ్డి, తాడూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## 'మన శంకర వరప్రసాద్ గారు' ఫ్యాన్స్‌కి ఇక పూనకాలే..!


టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సక్సెస్ ఫుల్ ఎంటర్టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సినిమాను తెరకెక్కిస్తుండటంతో మొదటి నుంచే ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక చిరంజీవి సరసన స్టార్ హీరోయిన్ నయనతార నటిస్తుండటం సినిమాకు మరింత క్రేజ్ తెచ్చింది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను జనవరి 4న తిరుపతిలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ట్రైలర్ రన్‌టైమ్‌పై చిత్ర యూనిట్ స్పష్టత ఇచ్చింది. ఈ ట్రైలర్ మొత్తం 2 నిమిషాల 30 సెకన్లు ఉండనుందని దర్శకుడు అనిల్ రావిపూడి ఎడిట్ రూమ్ నుంచి ఓ ఫోటోను షేర్ చేస్తూ వెల్లడించారు. దీంతో అభిమానుల్లో ట్రైలర్‌పై ఆసక్తి మరింత పెరిగింది. చిరంజీవిని పూర్తిగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు దగ్గర చేసే పాత్రలో ఈ సినిమా రూపొందుతున్నట్టు ఇప్పటికే లీకైన అప్డేట్స్ ద్వారా తెలుస్తోంది. అనిల్ రావిపూడి మార్క్ హ్యూమర్, ఎమోషన్‌తో పాటు మాస్ ఎలిమెంట్స్ మిక్స్ చేసి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని టాక్. ట్రైలర్‌లో చిరంజీవి టైమింగ్, డైలాగ్ డెలివరీ హైలైట్‌గా నిలవనున్నాయనే అంచనాలు ఉన్నాయి. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మిత కొణిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ప్రత్యేక పాత్రలో కనిపించనుండటం మరో పెద్ద ఆకర్షణగా మారింది. అలాగే కేథరీన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్, హర్షవర్ధన్, అభినవ్ గోమటం కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతానికి భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చుతుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. సంక్రాంతి సీజన్‌లో విడుదల కానున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక జనవరి 4న విడుదల కానున్న ట్రైలర్ సినిమాపై ఉన్న అంచనాలను ఏ స్థాయికి తీసుకెళ్తుందో చూడాలి. చిరంజీవి - అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఎంటర్టైనర్ మెగాస్టార్ ఫ్యాన్స్‌కు పండగ ట్రీట్‌గా నిలుస్తుందా లేదా అన్నది త్వరలో తేలనుంది.

## రజనీ చిత్రానికి యువ దర్శకుడు



సూపర్‌స్టార్ రజనీ కాంత్ 173వ చిత్రానికి దర్శకుడు ఖరారయ్యారు. యువ దర్శకుడు శిబి చక్రవర్తి ఈ అవకాశాన్ని దక్కించుకున్నారు. అగ్ర నటుడు కమల్‌హాసన్ స్వీయ నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి దర్శకుడిని ప్రకటిస్తూ మేకర్స్ శనివారం సోషల్‌మీడియాలో ఓ ఫొటోను షేర్ చేశారు. తమ నిర్మాణ సంస్థ పేరు ప్రతిష్ఠల్ని ఇనుమడింపజేసేలా ఈ సినిమాను భారీ స్థాయిలో రూపొందించబోతున్నామని మేకర్స్ పేర్కొన్నారు. త్వరలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభిస్తామని, వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేస్తామని చిత్రబృందం వెల్లడించింది. దీనికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్నందించబోతున్నారు. ఇతర తారాగణం, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. గతంలో ఈ సినిమాకు సుందర్ సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన చేశారు. అనివార్య కారణాల వల్ల ఆయన దర్శకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ భారీ ప్రాజెక్ట్‌కు దర్శకుడు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ అవకాశం శిబి చక్రవర్తిని వరించింది. 2022లో వచ్చిన 'డాన్' చిత్రంతో శిబిచక్రవర్తి దర్శకుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్నారు.

## చీరలో హెబ్బా పటేల్.. రెండు కళ్లు చాలవు..!



అందాల ముద్దుగుమ్మ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే అభిమానుల మనసు దోచుకుని, టాలీవుడ్ ప్రేక్షకుల ఫేవరెట్ అయిపోయింది. ఈ బ్యూటీ కూమారి 21 ఎఫ్ సినిమాతో తెలుగు అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తన నటన, గ్లామర్‌తో అందరినీ తన వైపుకు తిప్పుకుంది. తర్వాత తెలుగులో సినిమా అవకాశాలు తగ్గిపోవడంతో, ఈ బ్యూటీ కోలీవుడ్, బాలీవుడ్ చక్కేసి అక్కడ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయింది. దీంతో తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు రావడం లేదు, ఇక తెలుగు సినిమాల్లో నటించడం కష్టమే అనుకున్నారు ఈ ముద్దుగుమ్మ అభిమానులు. కానీ రీసెంట్‌గా ఈషా హర్రర్ మూవీతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీలో ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఇదే కాకుండా తెలుగులో పలు సినిమాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీరకట్టులో సింపుల్ లుక్‌లో కనిపించి, తన అందచందాలతో అందరి మనసు దోచేసుకుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్‌పై ఓ లుక్ వేయండి.

## లోక సినిమాకు ఫస్ట్ ఛాయిస్ మీరేనా..?



గతేడాది ఆగస్టులో విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అలాగే అటు ఓటీటీలోనూ ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో కళ్యాణి ప్రియదర్శన్ కంటే ముందు పార్వతి తిరువోతును కథానాయికగా అనుకున్నారట. ఇదే విషయంపై ఆమెను చిత్రయూనిట్ సంప్రదించిందని.. కానీ కొన్ని కారణాలతో ఆమె ఈ చిత్రాన్ని మిస్సైందంటూ సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. అయితే తాజాగా ఈ రూమర్స్ పై స్పందించింది పార్వతి. మలయాళం, తమిళం భాషలలో విభిన్న కంటెంట్ చిత్రాలతో వరుసగా సక్సెస్ అందుకుంటుంది పార్వతి తిరువోతు. ఇప్పుడు ఆమెన ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ ప్రథమదృష్ట్య కుట్టకర్. ఈ మూవీ టైటిల్ లాంచ్ వేడుకకు పార్వతి సైతం హాజరైంది. ఈ సందర్భంగా ఆమెకు లోక సినిమా ఆఫర్ వచ్చిందా ? అని అడగ్గా.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఇలాంటి ప్రశ్నలు అడగడం అనవసరం అని.. ఇలాంటి రూమర్స్ ఇంకా చాలా వింటుంటారని.. మీకు నచ్చింది మీరు విసుకోండి అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఇప్పుడు ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.

## విజయ్ దళపతి చివరి సినిమా.. జన నాయగన్ ట్రైలర్ వచ్చేసింది..







కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. దశాబ్దలుగా ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇన్నాళ్లు హీరోగా మెప్పించిన విజయ్.. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. సొంతంగా పార్టీ స్థాపించి ఎన్నికలలో పోటీ చేసేందుకు రెడీ అయ్యాడు. కొన్ని రోజులుగా అటు సినిమాలు చేస్తూనే.. మరోవైపు రాజకీయ ప్రచారాల్లో పాల్గొంటున్నాడు. అలాగే పూర్తిగా రాజకీయ నాయకుడిగా మారేందుకు సినిమాలకు సైతం రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు ఆయన నటిస్తోన్న చివరి సినిమా జన నాయగన్. దీంతో ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ సినిమాను జనవరి 9న రిలీజ్ చేయనున్నారు మేకర్స్.

ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. తాజాగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఇప్పుడు విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంటుంది. తెలుగులో ఈ సినిమాను జన నాయకుడు పేరుతో రిలీజ్ చేయనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ జోడిగా పూజా హెగ్డే నటిస్తుంది. అలాగే మమితా బైజు, బాబీ డియోల్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, సాంగ్స్, టీజర్ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ట్రైలర్ సైతం మూవీపై మరింత బజ్ క్రియేట్ చేసింది. యాక్షన్ తోపాటు బలమైన భావోద్వేగాలు నిండిన మాస్ ఎంటర్టైనర్ గా ఈ సినిమాను రూపొందించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. విజయ్ దళపతికి తమిళంతోపాటు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. ఇన్నాళ్లు ఆయన సినిమాలు తెలుగులోకి డబ్ చేయగా మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇటీవల వారసుడు సినిమాతో నేరుగు తెలుగు ప్రేక్షకులను అలరించాడు. ఇప్పుడు జన నాయకుడు మూవీతో మరోసారి టాలీవుడ్ ఆడియన్స్ ముందుకు వస్తున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**